ప్రజాశక్తి

Vol. 2, no. 112

(Apr. 27, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 112

(Apr. 27, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

12 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 27-4-47 ఆదివారం [సంచిక 112

ఈ సంచికలో

షేక్ అబ్దుల్లా దినోత్సవం మే 20

ఊరేగింపులూ సభలూ జరపాలి

న్యూఢిల్లీ, ఏప్రియల్ 26

అఖిల భారత సంస్థాన ప్రజామహాసభ అధ్యక్షుడు డాక్టర్ పట్టాభిగారిలా ప్రకటించారు.

"మే 20 వ తేదీకి షేక్ అబ్దుల్లాను జైలులో పెట్టి సంవత్సరం ముగుస్తుంది. సంస్థాన మహాసభ షేక్ అబ్దుల్లా దినోత్సవం జరప నిశ్చయించింది. కాంగ్రెసు ఆఫీసులు సంస్థానాలన్నిటా ఊరేగింపులు, సభలు జరపాలి. కాశ్మీర నాయకుల విడుదలకై చేయాలని తీర్మానించారి."

నిరంకుశ ప్రభువులపై డాక్టరు పట్టాభి మమత

ప్రజల పీడించే వారితో రాజీ రాయబారాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

సంస్థానాలతో భారతదేశ స్వతంత్ర సాధనకు గురిపెట్టిన సామ్రాజ్యవాదుల పిరంగులుగా చేయాలని బ్రిటిష్ కౌన్సిల్ చేస్తున్నవి. అందుకనే చిన్నచిన్న సంస్థానాలు శక్తిరిక్త భారతరాష్ట్రంలో ఎక్కడ చేరిపోరాదోనని వాటిని గ్రూపులుగా చేయాలని బ్రిటిష్ ప్రణాళికలు తయారుచేసింది; యూనియన్లను ఏర్పరుస్తున్నది. ఈ విషయమై సంస్థాన ప్రజామహాసభ ఒక తీర్మానం చేసింది.

ఆ తీర్మానం పత్రికల్లో పరిగావడలేదని డాక్టర్ పట్టాభిగారు ఇలా వివరించారు.

"ఆ తీర్మానం ప్రకారం సంస్థానాలు మూడు వర్గాలుగా విభజింపబడతాయి:

"1. పెద్ద సంస్థానాలు అంటే 50 లక్షల జనాభా, మూడు కోట్లు ఆదాయం కలవి ఈ వర్గం క్రిందికి వస్తాయి. ఇవి ప్రత్యేక యూనిట్లుగా ఉండవచ్చు. ప్రత్యేక కారణాలుంటే కొన్నిటికి మినహాయింపు ఇవ్వవలసి వస్తుంది.

2. సంస్థానాల గ్రూపులు అంటే ఆధునిక పద్ధతిలో పాలనను కొనసాగించడానికి తగిన విధంగా కొన్ని సంస్థానాలు చేరి ఏర్పడిన గ్రూపులు ఈ వర్గం క్రిందికి వస్తాయి. ఈ గ్రూపులో ఒక సంస్థానాధిపతే గ్రూపుకు చట్టబద్ధుడైన అధిపతిగా ఉంటాడు.

(3) మిగిలిన సంస్థానాలు పైవర్గాలకు చెందని మిగతా సంస్థానాలన్నీ కలిసి ప్రక్కనున్న బ్రిటిష్ ఇండియా రాష్ట్రంలో చేరిపోతాయి.

నిరంకుశ ప్రభువులకు పట్టాభి మద్దతు

"ఇందులో రెండోవర్గానికి సంబంధించి తగాదా వచ్చింది. సంస్థానాల గ్రూపులకు ఆ సంస్థానాధిపతిగాని చట్టబద్ధుడైన అధ్యక్షుడు ఉండ వీలులేదని, ఎవరైనావరే ఎన్నికలో పోటీచేసి గెలిచి అధ్యక్షుడు కావాలని కోరుతూ ముకుట్ బిహారీలాల్‌గారు సంస్థాన ప్రజా సభలో సవరణ తెచ్చారు.

"అంతే రెండోవరుసలో తమనుకూడ తిరస్కరిస్తారని పెద్ద సంస్థానాధిపతులు అనుమానించడానికి వీలేర్పడుతుందని నేను ఆ సవరణను ఆక్షేపించాను. గ్రూపులలో సంస్థానాధిపతులను తొలగిస్తే అసలవి బ్రిటిష్ రాష్ట్రాలలాగే అయిపోతాయి. అంటే 150 సంస్థానాలు ఒక దెబ్బతో విధ్వంసమవుతాయి. ఇందులో నరేంద్రులతో చేసుకున్న రాజీ, బ్రిటిష ప్రణాళిక పునాదులే తొలగిపోతాయి" అని పట్టాభిగారు నిరంకుశ బ్రిటిష్‌వాసుల పక్షంగా వకాల్తా పుచ్చుకున్నారు.

అధికసంఖ్యాకులు పట్టాభి సలహా పాటించలేదు

ఇంకా పట్టాభిగారిలా అన్నారు: "అయినా మా వాదాన్ని విషయనిర్ణయసభ వినలేదు. బిహారీలాల్ సవరణను ఆమోదించింది. తర్వాత వివరించి చెప్పగా తిరిగి ఈ సవరణను పరిశీలించాలని సభ ఆమోదించింది. ఈ సమయంలో ఈ గ్రూపులు యూనియన్‌లో భాగాలుగా ఉండాలని తీసివేయడంతో పెడతానని ముగించాలి అన్నారు. కాని అది వీలుపడలేదని అన్నారు" అని తాను నరేంద్రులకు మద్దతు ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు భారతస్వాతంత్ర్యాన్ని బలిపెడుతున్నానని భావించకుండా, ఏదో ప్రజాతంత్ర పద్ధతిని పెట్టినట్టుగా డాక్టరు పట్టాభిగారన్నారు. అయితే మహాసభలో ఆమోదింపబడినదిగా వారు ప్రకటించిన తీర్మానం ఈ క్రింద ఇస్తున్నాము.

తీర్మాన పాఠం

"యాభై లక్షల జనాభా, మూడు కోట్ల ఆదాయం కలిగి, ఆధునికంగా అభ్యుదయకర స్థాయిలో పాలన నడపగల సంస్థానాలే ఫెడరల్ యూనియన్‌లో చేరడానికి తగిన యూనిట్లుగా భావించాలి. అవసరమైతే తగినంత కారణముంటే మినహాయింపు చేయవలెందాలి. కాని, ఏమైనప్పటికి ఆ యూనిట్లు ఆధునిక అభ్యుదయకర స్థాయిలో పాలన నడపగలిగి వుండాలి.

"మిగత అలాంటి స్థాయికి చెందని సంస్థానాలు భూగోళ, చారిత్రక, సాంప్రదాయ, భాషలకుబట్టి గ్రూపులుగా మాత్రమే వుండగలవు. అవి సాధ్యమైనంతలో ప్రత్యేక సంస్థానాలుగా వుంటాయి. అవి యూనియనులో భాగాలుగా పాలింపబడతాయి. ఆ గ్రూపులకు అందులోని ఒక సంస్థానాధిపతి చట్టబద్ధుడైన అధిపతిగా ఎన్నుకోబడాలి.

"మిగత సంస్థానాలన్నీ రాష్ట్రాల్లో కలిసిపోతాయి. అవి సంస్థానాలుగా వుండవు."

రాజ్యాంగసభ

నరేంద్రులతో రాయబారాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

రాజ్యాంగ నిర్మాణసభకు సంస్థానాల ప్రతినిధులను ఎన్నుకొనే విషయమై రాయబార కమిటీ నరేంద్రమండలితో చేసుకున్న రాజీనిగూర్చి ఒక తీర్మానాన్ని పండిత నెహ్రూ రాజ్యాంగసభ సమావేశంలో ప్రవేశపెట్టాడు. ఆ ఎన్నిక పద్ధతి ప్రకారం సంస్థానాలు వెంటనే ప్రతినిధులను పంపాలనికూడ ఆ తీర్మానంలో ఉంటుంది.

ఆ రాజీ ప్రకారం సంస్థానాలు నాలుగు వర్గాలుగా విభజింపబడినవి; (1) ఒకే ప్రతినిధిని పంపగల సంస్థానాలు ఆ ఒక ప్రతినిధిని ఎన్నుకొని పంపాలి (2) ఇద్దరు ప్రతినిధులను పంపే సంస్థానాలు వీరు ఒకరిని ఎన్నుకొనాలి. ఒకరిని సంస్థానాధిపతి నామినేట్ చెయ్యాలి (3) ముగ్గురు ప్రతినిధులను ఇచ్చే సంస్థానాలు ఇద్దరిని ఎన్నుకొనాలి, ఒకరిని నామినేట్ చెయ్యాలి. (4) అంతకుపైగా ప్రతినిధులను పంపే సంస్థానాలు సగం మందిని ఎన్నుకొనాలి. మిగతావారిని నామినేట్ చెయ్యాలి.

బ్రిటిష్ ఉరిత్రాడును నాయకులు పూలమాలగా స్వీకరించారు

ఈ రాజ్యాంగసభ నియమించిన రాయబారకమిటీ ఈ ఎన్నికపద్ధతి విషయమై మాత్రమే ఆలోచించవలసింది. కాని రాజీ చేసుకోవాలన్న ఆదుర్దాతో కాంగ్రెస్ నాయకులు మిగతా విషయాలను కూడ నిరంకుశ ప్రభువులతో సంప్రతించారు. బ్రిటిష్ ప్రణాళికను పరిపూర్తిగా ఒప్పుకున్నామని చెప్పారు. అంతేకాక, ఏ ప్రాతిపదికన వారు ఇష్టం లేకపోతే, రాజ్యాంగసభలో చేరక పోవచ్చునని నెహ్రూ పటేలుగార్లు చెప్పారట. ఇదుగో నిరంకుశ రాజ్యపాలన సాగించేందుకు సంస్థానాధిపతులకు వీరు అనుమతి ఇచ్చారు.

సంస్థానాల పరిహద్దులను బ్రిటిష్ ప్రభుత్వం ప్రజల భాషా సంస్కృతులనుబట్టికాక ప్రజలను చీల్చడానికే చేశారు. అలాంటి పరిహద్దులను మార్చకుండా దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడవు. పరిస్థితి ఇలా ఉండగా సంస్థానాధిపతుల ప్రాదేశిక హక్కులను ఇరుపార్టీలు ఒప్పుకోవడం చేయని ... ఏమని వాగ్దానమిచ్చారట. అంగుళం

బ్రిటిష్ ప్రభుత్వాన్ని పొమ్మననే కూడదట

లీగ్ నాయకుడు ఫజ్లుల్‌హక్ బానిస బుద్ధి

వారిని ఉండమని ప్రచారంకూడా చేయాలట

కలకత్తా, ఏప్రిల్ 25

బెంగాల్ మాజీ ప్రధాని ఫజ్లుల్‌హక్కు దేశంలోని కల్లోలాలను గురించి ప్రకటన చేస్తూ ఈ విధమైన సిగ్గుమాలిన ప్రకటన చేశారు:

"విత్తనం వేసినవారు దాని విషఫలితాలను అనుభవించక తప్పదు. బ్రిటిష ప్రభుత్వం వారు ఫిబ్రవరి 20 నాడు చేసిన ప్రకటనను ఉపసంహరించుకోవలసిందని, బ్రిటిష్‌ప్రభుత్వం సహాయంతో భారతదేశం శాంతియుతంగా అభివృద్ధిపొందే వీలు కలిగించవలసిందని ఆందోళన చేయవలసిన సమయం ఆసన్నం అయింది.

"ఇప్పుడు మనం బ్రిటిష్‌వాళ్ళని పొమ్మనకూడదు ఉండమని ఆందోళన చేయాలి."

కలాత్ నవాబు గొంతెమ్మ కోరికలకు

జనాబ్ జిన్నా అంగీకారంవుందట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

బెలూచిస్తాన్‌లోని అ జమాన్ ఇ వతన్ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ సమద్‌ఖాన్ వేదాంత పత్రికా ప్రతినిధితో ఇల్లా చెప్పాడు:

"కలాత్ సంస్థానంయొక్క ప్రస్తుతపు పరిహద్దులమధ్యనున్న ప్రదేశమేగాకనవాబు బ్రిటిష్ వారికిచ్చిన ప్రదేశంతోసహా స్వతంత్రంగా వుండాలనే కలాత్ నవాబుయొక్క కోరికను జనాబ్ జిన్నా అంగీకరించారట. ఈ విషయం నవాబే నాతో చెప్పారు.

"నేను జాతీయవాదిని ఐక్యభారత దేశమే నా అభిమతం. కాని ఏదైన దేశం వైదొలగ నవరే, కేంద్రంలో చేరేందుకు, చేరకుండేందుకు స్వతంత్రం వుండాలి. పరిహద్దు రాష్ట్రం, బ్రిటిష్ బెలూచిస్తాన్, పంజాబులో కొన్ని గాలు, పరిహద్దు తెగలప్రదేశాలు కొన్ని 'పఠాన్‌స్థాన్'గా చేయాలని నా అభిప్రాయము".

కలాత్, బెలూచిస్తాన్‌లోని సంస్థానం క్వెట్టా, బెలూచిస్తాన్‌లోని కొన్ని తహశీళ్ళను తనకు రావాలని నవాబు పట్టుపడుతున్నారు. బ్రిటిష్‌ప్రభుత్వంయీ కలాత్‌ను పెద్ద మిలిటరీ కేంద్రంగా తయారుచేసి అటు పడమటి ఆశియాదేశాల స్వాతంత్ర్యానికి ఇటు భారతదేశ స్వాతంత్ర్యానికి కొరకంచులా తయారు చేయాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నది. విమానాశ్రయాలు, రైల్వేలు నిర్మిస్తున్నారు. 'స్వాతంత్ర్యం' పేరుతో దేశద్రోహానికి అయువుపట్టు అవుతుంది కలాత్.

సంస్థానాలు తమ ఇష్టంవస్తే సభలో చేరవచ్చు. లేదా లేదు అని కూడ చెప్పారు.

కాశ్మీర్ హైద్రాబాదులకు

ఇంకోరకం పద్ధతి చూస్తారట

కాశ్మీర్ హైద్రాబాదుసంస్థానాలలో జరిగిన హత్యాకాండ, దారుణ నిర్బంధ విధానం లోకవిదితం. శాసనసభలను ప్రజాసంస్థలన్నీ బహిష్కరించాయి. వేలకొలదిమంది జైళ్ళలో మ్రగ్గుతున్నారు. రైతులు, సామాన్య ప్రజలు నానాహింసలు పడుతున్నారు.

ఇలాంటిచోట్ల సంస్థానాధిపతులు తమ రాజీనత్యాన్ని విసురుతుంటే ప్రజాపోరాటాన్ని బలపరచడం మానివేశారు. అటుకు అస్వతంత్ర పోరాటం నడిపిన వీరులందరూ జైళ్ళలో మ్రగ్గుతుండగనే రాజ్యాంగనిర్మాణ సభలోనికి ఈ సంస్థానాలనుండి ఎలా ప్రతినిధులను పంపాలా అని ఆలోచించారు.

అక్కడున్న నామమాత్రపు శాసనసభల నుండి ప్రతినిధులను ఎన్నుకునేందుకు అంగీకరిస్తే ప్రజల క్రోధం పెచ్చుపెరిగిపోతుందని భోపాలు నవాబుద్వారా ఏవో సూచనలు అందజేశారట. సంస్థాన ప్రజా మహాసభ తీర్మానానికే ఇది విరుద్ధం.

ఎలాగో రేపటి సమావేశానికి సంస్థాన ప్రతినిధులను రప్పించుకోవాలనే ఆదుర్దా కాంగ్రెసునాయకులలో పెరిగిపోయి, ప్రజలనే మరచిపోతున్నారు. భారత స్వతంత్ర శత్రువులైన వారితో రాజీ ముచ్చట్లు సాగిస్తున్నా

విభజన పనికిరాదు

బెంగాలు ప్రజలలో ప్రచారం చేయడానికి కమిటీ నియామకం

కలకత్తా, ఏప్రియల్ 2[illegible]

బెంగాలులో [illegible] పాకిస్తాన్, బెంగాల్ విభజన యత్నాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడానికి ఒక కమిటీ ఏర్పడింది.

మతసమస్యతో బెంగాలును విభజించడం జాతీయతకు విరుద్ధమని, అఖండ ఒప్పుకోవడం పాకిస్తానుకు అంగీకరించడమే అవుతుందని, తూర్పు-ఉత్తరబెంగాల్ జిల్లాలోని హిందువుల స్థితి దాని ఇబ్బందికరం పెడుతుందని ఈ కమిటీని నియమించిన ప్రముఖ నాయకుల సమావేశం ప్రకటించింది.

రాష్ట్రవిభజనకు ఒప్పుకోవడం తప్పు

సయ్యద్ అలీ జహీర్

లక్నో, ఏప్రిల్ 2[illegible]

తాత్కాలిక ప్రభుత్వంలో మాజీ సభ్యుడు సయ్యద్ అలీ జహీర్ దేశపరిస్థితులపై ఒక ప్రకటనచేస్తూ ఇల్లా చెప్పారు.

"బ్రిటిష్‌వారు వెళ్ళిపోయేముందు ఏర్పాట్లు చేయడానికి వస్తున్న కొత్త వైస్రాయి ఇంతకు చేసిందల్లా గాంధీ జిన్నాల సంతకాలతో ఒక ప్రకటన చేయించడమే. దానివలన తాము ముస్లిముల ఏకైక ప్రతినిధిననీ, గాంధీ - కాంగ్రెసులు హిందువుల ప్రతినిధులనీ చెప్పే వాదాన్ని ధృవపరచడం మాత్రమే ఫలితం. విచారమైన ఫలితం కలిగాలంటే వేటి కల్లోలాలకు కారణమైన ఆగస్టు 16 నాటి (1946) రోజాల

(మిగతా 11 వ పేజీలో)

తుంగభద్ర ప్రాజెక్టు క్రింద భూమిఅమ్మకానికిపరిమితి

మదరాసు అసెంబ్లీలో బిల్లు ఆమోదం

మద్రాసు, ఏప్రిల్ 24

తుంగభద్రా ప్రాజెక్టుక్రింద భూముల అమ్మకాన్ని పరిమితిచేస్తూ ప్రభుత్వం తెచ్చినబిల్లు నేడు చట్టమయింది. సెలెక్టు కమిటీ మార్పులతో బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెడుతూ రెవిన్యూ మంత్రిగారు యిలా అన్నారు:

కొన్నిసందర్భాలలో ప్రభుత్వమే భూమిని కొనడంలో సెలెక్టుకమిటీ కొన్నిమార్పులు చేసింది. 1944 అక్టోబరు 1 వ తేదీ తర్వాత 50 యకరాలకు మించి భూమిని కొన్నవారి నుండి పై భూమి అంతా కొన్నధరకే ఈచట్టం వచ్చిన మూడేళ్ళలోగా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు. ఈ మూడేళ్ళలోగా ఆ భూమి యితరులకు అమ్మినప్పటికీ కొన్నవారు కూడ బాధ్యులవుతారు. పర్మిట్లద్వారా భూమి సంపాదించినవారు 15 ఏళ్ళలోగా అమ్మడానికి వీలులేదు. ఈ మార్పులు చాలముఖ్యమయినవని రెవిన్యూమంత్రి చెప్పారు.

బేగం అమీరుద్దీన్ (ముస్లింలీగ్)గారు మాట్లాడుతూ, ఏవ్యక్తి 50 యకరాలు మించి కొనరాదనడంకంటె ఏ కుటుంబమూ కొనరాదని వుండాలని సూచించింది.

యిందువల్ల ఒకే కుటుంబంలో వివిధ సభ్యుల పేరా 50 యకరాలు కొనకుండా అపుచేయడానికి వీలు అవుతుందని ఆమె అన్నారు. (చర్చ అనంతరం రెవిన్యూ మంత్రి జవాబిస్తూ 50 యకరాల పరిమితి కుటుంబానికేగాని వ్యక్తికి కాదనిచెప్పారు.) విభజనలలో ఈ విషయం స్పష్టపడుతుందని అన్నారు. పర్మిట్లు విషయంలో చిన్నతరంగా యివ్వదలచాయనీ, ప్రభుత్వోద్యోగులు ఎక్కువగా భూములు సంపాదించినవిషయం స్పష్టంగా తెలియచేస్తే తీవ్రచర్యలు తీసుకుంటామనీ, రెవిన్యూమంత్రి అన్నారు.

తర్వాత క్లాజువారిగా బిల్లు చర్చింపబడి చట్టమయింది. తర్వాత మలబారుయిరిగేషను బిల్లునుకూడ అసెంబ్లీ చట్టంగా అంగీకరించింది.

గుంటూరు క్షామం

ఈ సాయంత్రం గుంటూరుజిల్లా ఆహార పరిస్థితిపై అసెంబ్లీలో చర్చజరిగింది. ప్రకాశంగారు [illegible] కొత్త మంత్రులను తీవ్రంగా విమర్శించారు. రంగాగారు ధాన్యం ధరను పెంచమని కోరుటకు [illegible]గారు [illegible] చెప్పారు. ఇంకా యిలా అన్నారు.

"రంగాగారు రైతుల మేలుకోరే ధాన్యం ధర పెంచమని చెప్పారు. రైతులు పత్యా

(మిగతా 12 వ పేజీలో)

ఇండియాపై పెత్తనం కోసం అమెరికా సామ్రాజ్యవాదుల పన్నాగాలు

రాయబారిగా గ్రాడీని నియమించడంలో అంతరార్థం

గ్రాడీ భారతదేశ మిత్రుడనుకోవడం పట్టి భ్రమ

హెన్రీగ్రాడీ అనే అతన్ని అమెరికా ప్రభుత్వం ఇండియాలో తన రాయబారిగా నియమించింది. "భారతదేశం గురించి క్షుణ్ణంగా తెలిసినవాడు. దేశం యొక్క ఆర్థిక, పారిశ్రామిక సమస్యలను సానుభూతితో అర్థంచేసుకున్న వాడు" అని మనపత్రికలు, ఇతని నియామకాన్ని అభినందించాయి.

రాయబారిగా నియమింప బడ్డారని అధికారప్రకటన జరిగినప్పుడే ఈ గ్రాడీ ఇలా అన్నాడు. "పరిశ్రమల్లోను, రైళ్ళు మొదలైనవాటి విషయంలోనూ ఇక్కడి ముఖ్య పరిశ్రమదారుల తోడ్పాటును ఇండియా కోరినట్లయితే అక్కడికివెళ్ళి కొంతకాలం ఉండి. అక్కడివాటికి పూర్తిగా తోడ్పడడానికి ఒప్పుకొనేవారు కొందరుంటారని నేను గట్టిగా చెప్పగలను."

పిచ్చిభ్రమలు

ఈమాటలను బి.బి. బిర్లాగారి 'ఈస్టర్న్ ఎకనామిస్టు' ఏప్రిల్ 11 వ తేదీని ఇలా రాసింది." ఇండియా అమెరికాల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడానికి గ్రాడీనియామకం తోడ్పడగలదు. మన పరిశ్రమలు ఇంకా విస్తరించడానికి, పరిశ్రమల్లో శాస్త్రీయ అభివృద్ధి కలగడానికి అవకాశం కలుగుతుంది."

గ్రాడీ భారతదేశాభిమాని. భారత పరిశ్రమాభివృద్ధికి అనుకూలుడు అనే భ్రమే జాతీయ పత్రికలన్నీ ఈవిధంగా వ్యాఖ్యానించడానికి కారణం. 1942 లో భారతదేశానికి వచ్చిన అమెరికా పారిశ్రామిక కమిషన్ అధ్యక్షుడుగా ఉండి యితనిచ్చిన రిపోర్టు. మన పరిశ్రమాభివృద్ధికి అమూల్యమైన సూచనలతో నిండిఉంది అనే నమ్మకమే యీ భ్రమకు ముఖ్య కారణం.

భారతదేశం స్వతంత్రం కావాలనీ, భారత ప్రజలు సిరిసంపదలతో తులతూగాలనీ, అమెరికా హృదయపూర్వకంగా వాంఛిస్తున్నదనే ఈ భ్రమను మరింత పెంచింది. ఇదెంతవరకు సరైనదో చూద్దాం.

గ్రాడీ మిషన్ రిపోర్టు

1942 లో గ్రాడీ మిషన్ తయారుచేసిన రిపోర్టును పరిశీలిద్దాం.

భారత దేశంలో పరిశ్రమాభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించి "ఇక్కడ యుద్ధపరికరాల ఉత్పత్తిని పెంపొందించడానికి అమెరికా ప్రభుత్వం ఏవిధంగా తోడ్పడగలదో సూచించడానికే" యీ కమిషన్ వచ్చింది. దేశంలో ...

... ర్టుపై ఆశపెట్టుకొన్న వారందరికీ ఆశాభంగం కలుగుతుంది.

ఇండియాలోని యుద్ధకృషిని అభివృద్ధి చేయగల కొన్ని సూచనలు గ్రాడీ కమీషన్ చేసిన మాటనిజమే. అధమపక్షం కొంతవరకయినా అమెరికానుండి 'అరువు - కవులు' సప్లయిమీదా, అమెరికా యంత్రసామగ్రి సలహామీదా ఆధారపడి, ఇండియాలో పారిశ్రామిక ఉత్పత్తిని కొద్దిగా అభివృద్ధి చేయగల మార్గాలుకూడా సూచించారు.

కాని, ప్రధాన పరిశ్రమల విషయంలో, వలసదేశాలపట్ల సామ్రాజ్యవాదుల వైఖరినే ఈ గ్రాడీ కమీషన్ కూడ పూర్తిగా అవలంబించింది.

ఆరోజుల్లో ఇండియాలో యుద్ధకృషి త్వరిత్వరగా కావాలి కాబట్టి, ప్రధాన పరిశ్రమలను గురించి తలపెట్టడానికి వ్యవధిలేదంటూ, బ్రిటిష్ ప్రభుత్వం పరిశ్రమాభివృద్ధిని అరికట్టింది తాత్కాలిక అవసరాలకు కావలసిన చిన్న యుద్ధపరిశ్రమలను మాత్రమే పెంపొందించింది అదేసమయంలో ఆస్ట్రేలియా, కనడా మొదలైన డొమినియన్ దేశాల్లో ప్రధాన పరిశ్రమలను విరివిగా స్థాపించి అభివృద్ధిపరచడానికై బ్రిటిష్‌ప్రభుత్వానికి యుద్ధపరిస్థితులు అడ్డుతగులలేదు. గ్రాడీ కమీషన్‌కూడా, బ్రిటిష్ ప్రభుత్వ వాదనకు తాళంవేసి ఇండియాలో ప్రధానపరిశ్రమల విషయం తలపెట్టకూడదని సూచించింది

★ ఇండియా పడమటి తీరంలో నౌకా నిర్మాణం విషయంచూడండి. "దెబ్బతిన్న నావల మరామత్తు ప్రధానం. దానికి ఆటంకం కలిగిస్తుంది కాబట్టి నౌకా నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలి" అని గ్రాడీ రిపోర్టు సూచించింది. ఇండియా చేయవలసినపనంతా దెబ్బతిన్న నావలను మరామత్తు చేయడమే.

● హైడ్రో ఎలక్ట్రిక్ (నదీప్రవాహంనుండి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి ...

[illegible]

అమెరికా పన్నాగాలు

ప్రేమసాగర్ గుప్త

ఇండియా అభివృద్ధికి తోడ్పడాలన్నదృష్టి లేనేలేదు

స్టెర్లింగు నిలవల విషయంలో అమెరికా వైఖరి

బ్రిటిషువారి రిపోర్టును త్రోక్కిపెట్టడానికి కారణం

ముఖ్యపరిశ్రమల ప్రస్తావనేలేదు

అమెరికా సామ్రాజ్యవాదుల ప్రతినిధే గ్రాడీ

— (పీపుల్స్ ఏజ్ నుండి)

ధరిత్రి అంతా దున్నేవాడిది

ఏ. సోమసుందర్

1948 జూన్‌నాటికి సామ్రాజ్యవాదులను వెళ్ళగొట్టాలి

కార్మికులకు, ప్రజలకు విభేదాలు కల్పించే బ్రిటిష్ కుట్రలను భగ్నంచేదాం

★ మతకలహాలు రేపేటందుకు చేసే కుట్రను ధ్వంసంచేయాలి.

★ నూతన స్వతంత్ర భారత దేశ నిర్మాణానికై కార్మికుల సంఘాలలోనికి చేర్చాలి.

★ సోషలిజం స్థాపించడానికి, అందరియొక్క అభివృద్ధికీ ప్రపంచ శ్రామిక వర్గంతో కలిసి మెలసి పోరాడాలి.

బ్రిటిష్‌సామ్రాజ్యవాదం పారిపోతున్నది భారతదేశం స్వాతంత్ర్యాన్ని అందుకోబోతూంది. అటువంటి సమయంలో శ్రామికవర్గం 1947 మే డేనో త్సవాన్ని జరుపుతోంది.

బ్రిటిష్‌సామ్రాజ్యవాదం ఇంతకాలం భారతీయకార్మికులను దుర్భర ఆర్థిక పరిస్థితులలో అణచివుంచింది. ప్రజాతంత్రహక్కులను వారికినిరాకరించింది విపరీతమైన నిర్బంధవిధానాన్ని అమలు జరిపింది. కార్మికులు తమ ఆర్థిక దాస్యాన్ని వదుల్చుకొనేటందుకు పోరాటం సాగిస్తూ, భారతప్రజల పరమశత్రువయిన సామ్రాజ్యవాదాన్ని అణచిపెట్టి సుఖమైన జీవిత నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

సామ్రాజ్యవాదులు 1948 జూన్ నెలనాటికి భారతదేశాన్ని విడిచిపోతామని చెప్పక తప్పిందికాదు. సామ్రాజ్యవాదులు చెప్పినట్లుగాచేసి తీరేటట్లు చేయడానికి శ్రామికవర్గం తీవ్రంగా పనిచేయ గలదని ప్రజల సంయుక్తశక్తితో వారిని తిరిగి చూడకుండా వెళ్ళిపోయేటట్లు చేయగలదని శ్రామికవర్గం మే దినోత్సవంనాడు స్పష్టంగా ప్రకటించాలి.

సామ్రాజ్యవాదుల విచ్ఛిన్నతా యత్నాలు

సామ్రాజ్యవాదులు అడుగడుగునా ప్రజలలోను, కార్మికులలోను విచ్ఛిన్నం కలగచెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు. జాతీయోద్యమానికి కార్మికోద్యమం నను శత్రువుగా ప్రదర్శించి ఆ రెంటి మధ్య పెద్ద అగాధం కల్పించి, తమ ప్రభుత్వాన్ని మరింతకాలం పొడిగించుకొనేటందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలలో వారికి దేశంలోని స్వార్థపరులైన పెట్టుబడిదారీ వర్గం తోడ్పడు ...

... వాదులు తీవ్రకృషి చేస్తున్నారు. అలా చేసిన తర్వాత కార్మికవర్గాన్ని అణచివేసినా ప్రజలపార్టీలు వంకకుండా వూరుకుంటారని వారి అభిప్రాయం. ఆ విధంగా సామ్రాజ్యవాదులకు పరమశత్రువయిన శ్రామికవర్గాన్ని 1948 జూన్‌కు పూర్వమే ఓడించివేసి, జాతీయోద్యమాన్ని బలహీనం చేయాలని వారి ఆతురత.

ఇంతతో ఇది పూర్తికాదు

రాబోయే పది-పన్నెండు మాసాలతో వారు తమ ప్రయత్నాలను మరింత తీవ్రంగా సాగిస్తారు సామ్రాజ్యవాదుల ప్లానులను నిర్విఘ్నంగా సాగించుకోవాలని వాళ్ళఎత్తు. వేలు, లక్షల మందిని వుద్యోగాలనుండి తొలగించి నిరుద్యోగులను చేస్తారు. భారతీయ శ్రామికవర్గానికి క్షుద్భమైన తిండి కూడా లేకుండా చేస్తారు.

ప్రజలకు, శ్రామికులకు మధ్య విభేదాలు కలిగించే సామ్రాజ్యవాదులఎత్తులను ఏక శిరంతో శ్రామికవర్గం, ప్రజలూ కలసి మే దినోత్సవంనాడు ఖండించాలి. కార్మిక పోరాటాలకు, వారి కోరికలకు పూర్తి సానుభూతిని ప్రకటించాలి. కార్మికులపై పోలీసులు తుపాకులు కాల్చడం అనే దుర్నీతిని సాగనివ్వమని ప్రజలూ, కార్మికులూ దృఢ ప్రతిజ్ఞ తీసుకోవాలి. మంత్రివర్గాలు భారతీయ పెట్టుబడిదారుల ...

[illegible]

ఐక్యతతో పోరాటం సాగించుతాం మే దినోత్సవానికి కమ్యూనిస్టు ప్రతిజ్ఞ

దేశనిర్మాణంలో కార్మికుల సహాయం

ప్రజలు కార్మికుల విజ్ఞప్తి

ఐక్యతతో అధికారం లాక్కోండి

ప్రజాతంత్ర దేశాలకు అభినందనలు

★ కార్మికుల ప్రధాన కోరికలకు ప్రజలందరూ సానుభూతించాలి.

★ 1948 జూన్‌నాటికి బ్రిటిష్ వాళ్ళు దేశంవదలి పోయేటట్లు చేయాలి.

★ శ్రామికవర్గాన్ని ప్రజలనుండి వేరుచేసి అణచివేయాలనే బ్రిటిష ...

బెవిన్ విధానం బ్రిటిష్ స్వాతంత్ర్యానికి భంగకరం

వాగీతం

'అనిశెట్టి'

ఉపాధ్యాయులపట్ల ఉదాసీనత - ప్రజాప్రభుత్వానికి తగని పని

"ప్రత్యక్ష చర్య నినాదం ఒక్క బ్రతుకు తెరువుకే గాదు - భావిభారత భాగ్యోన్నతికి కూడాను"

ఆంధ్రరాష్ట్ర ప్రాధమికోపాధ్యాయ మహాసభలో ప్రముఖుల ప్రసంగాలు

"ఉపాధ్యాయవృత్తి ఉన్నతమైనది. పవిత్రమైనది; మీరు విద్యాబోధకులు మాత్రమేగాదు, ప్రజాబోధకులు. ప్రజలలో చైతన్యం రేకెత్తించి దారిద్ర్యాన్ని రూపుమాపేందుకు మీరు పర్యవేక్షించవలసిన పాత్ర చాలా గొప్పది. భావి భారత భాగ్యోన్నతి మీ చేతుల్లో ఉన్నది."

పాధ్యాయులందరికీ అవసరప్రాయులయ్యారని చెప్పారు.

మహాసభను ప్రారంభిస్తూ ప్రసిద్ధాంధ్ర నాయకులు శ్రీ గొరిపర్తి హరిసర్వోత్తమరావుగారు భారత జాతీయ వికాసానికి ఉపాధ్యాయులే పట్టుకొమ్మలని, వారి పరిస్థితి చాలా శోచనీయమని, వారి న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం వెంటనే మంజూరుచేయాలన్నారు.

సహాయకార్యదర్శులు:

1. శ్రీ ఆర్. కంబగిరి రాజాగారు
2. శ్రీమతి వై. మాణిక్యాంబగారు


తీర్మానాలు

వైజ్ఞానిక ప్రదర్శనాలు

మహాసభ

29-4-47 ఉదయం 7-30 గంటలకు

కార్యవర్గము



బడిపంతుళ్ళమీద పటేల్ దాడి

బొంబాయిలో ఉపన్యసించుతూ సర్దార్ వల్లభాయి పటేలు ఉపాధ్యాయులకు హితబోధ చేసారు. వచ్చుతు కొన్ని తునకలు:

"ఇప్పటి ఉపాధ్యాయులు పాతకాలంలో మాదిరిగా కొన్ని గంటలు పనిచేసి యాంత్రికంగా మారిపోయారు. కూలివాని ...

... పంతుళ్ళకు యిచ్చి బ్రిటిషు ప్రభుత్వం నీచంగా ప్రవర్తించింది. ఇచ్చే జీతాలు చాలడంలేదు. మరి పూర్వం మాదిరిగా శిష్యులు కావలసిన పదార్థాలు తెచ్చి ఇవ్వడంలేదని సర్దారుగారే అంగీకరించుచున్నారు.

... వస్తుంది. ఇది వింతకాదు. మున్ముందే నక్కం.

మంచి అవకాశము

ప్రజాసామాన్యమునకు అందజేయుటకై ముఖ్యమైన పుస్తకాలు ప్రతివారూ చదువవలసినవి తక్కువ ధరలకు యిస్తున్నాము. వాటిగోదాలు ముగించి పుస్తకాలు కూడ తగ్గింపుగా యిస్తున్నాము. మా ఏజెంట్లున్న ప్రదేశాలలో కూడా దొరుకుతాయి.

	అసలు ధర	తగ్గింపు ధర
చిటగాంగు వీరపోరాటము	1-0-0	0-8-0
నేటి కమ్యూనిస్టు సిద్ధాంతము	0-6-0	0-2-0
కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి జవాబు		
1 వ భాగము	0-8-0	0-4-0
2 వ భాగము	0-12-0	0-8-0
3 వ భాగము	0-12-0	0-8-0
విశాలాంధ్రలో ప్రజారాజ్యం	0-8-0	0-4-0
		1-14-0
పోస్టేజి		0-0-0
		2-8-0

పై పుస్తకాలన్నీ (సెట్టు) కొన్నవారికి ఈ క్రింది పుస్తకాలు ఉచితంగా యివ్వబడును.

(1) ఆంధ్రమహాపోరాటానికి కదలిరండు ...

నైజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా మహారాష్ట్రంలో ప్రజా విజృంభణ

ఉద్యమం విస్తరింపజేయలేని స్టేట్ కాంగ్రెస్ అసమర్థత

తెలంగాణా ప్రజలతోపాటు నైజాం మహారాష్ట్ర ప్రాంత ప్రజలలో, ముఖ్యంగా రైతాంగంలో, నైజాం నిరంకుశ జాగీర్దారీ, జమీందారీ దౌర్జన్యాలపట్ల విముక్తి కొరకు బ్రహ్మాండమైన ప్రజా పోరాట వెల్లువ వచ్చింది. వివిధ జిల్లాలలో ప్రజలు తమంతట తామే నిరంకుశోద్యోగులకు వ్యతిరేకంగా విజృంభించారు. నాందేడు జిల్లాలో స్టేటు కాంగ్రెసు కార్యకర్తయగు పాంసరే గారి హత్యపై, లెవీ వసూళ్ళకు వ్యతిరేకంగా విజృంభించుట, నైజాం ప్రభుత్వం దానికి హిందూ - ముస్లిం కలహస్వరూపమిచ్చి అణచివేయుటకు స్టేటు కాంగ్రెసు నాయకులు ప్రజా వెల్లువ నక్రమ మార్గానబెట్టి నాయకత్వం వహించి నడిపించలేకపోవుట ...

... ముటలో బయల్పడుతున్నారు. కాని ప్రజల చైతన్యమున్నది. వ్యక్తియున్నది. వారిని నడిపించే నాయకులు మాత్రం లేరు. స్టేటు కాంగ్రెసు యీపని చేయగలిగి గూడా చేయటంలేదు. స్టేటుకాంగ్రెసుకు ఔరంగాబాదు జిల్లాలో ముఖ్యమైన స్థానమున్నప్పటికీ ఆ ప్రజాపోరాటాలను గురించి మౌనము వహించింది.

స్టేట్ కాంగ్రెస్ అసమర్థత

ఎన్నికలలో పాల్గొన్న షాహుకారుపై సాంఘిక బహిష్కరణ

జాన్బా అరెస్టు - చిత్రహింస

తమ భూముల స్వాధీనం చేసుకొన్నారు

రైతుల హత్య

దావుడీ (ప్రభుత్వ కార్యాలయాల కుపయోగించే ఇళ్లు) పై త్రివర్ణపతాకం

తహసీల్దారు పలాయనం

ఈతచెట్లను కొట్టారు

త్రివర్ణపతాక రక్షణకై 8 వేల ప్రజలు

రోహిలా దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజా వెల్లువ

షాహుకార్ల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా వెల్లువ

జమీందార్ల, భూస్వాముల రక్షణకై వ్యవసాయ కూలీల ప్రాణాలు తీశారు

నాంవరం కాల్పులపై నల్లగొండ జిల్లా నాయకుల ఖండన

దేవులపల్లి వెంకటేశ్వరరావు (నల్లగొండ జిల్లా కమ్యూనిస్టుపార్టీ); ఆరుట్ల రామచంద్రారెడ్డి (నల్లగొండ జిల్లా ఆంధ్రమహాసభ) గారలు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"నిజాం ప్రభుత్వం నాంవరం కాల్పులను గురించి చేసిన ప్రకటన అంతా పచ్చి బూటకాలతో నిండివుంది. రైతు - కూలీల నెత్తురు రుచిమరిగిన ఈ ప్రభుత్వం ఇలాంటి ప్రకటనలు ఇవ్వడం పరిపాటి అయింది.

చందుపట్లలో ఒక దొమ్మీ జరిగిందని, దానిలో నాంవరం ప్రజలుకూడా పాల్గొన్నారని ...

... అక్రమంగా తీసుకున్న భూములను వారు తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

3. ఆ పిగాల జమీందారు భూమి సేద్యంచేసే కౌలుదారులు ఇదివరకు చేయలేనివారు, కౌళ్ల తగ్గింపుకై ఆందోళన సాగించారు. జమీందారు భూమి ఆక్రమించకుండా సాగుకు తెస్తున్నారు.

గత నాలుగువారాలనుంచి, పైయిద్దరు జమీందారులు ప్రభుత్వాధికారులతో మంతనాలు జరిపారు. రైతుల భూములను దక్కించుకోడానికి వ్యవసాయకూలీలకు నామమాత్రపు కూలి ఇచ్చి (10 సేర్ల) వెట్టి చేయించుకొని ...

కాల్పుల తర్వాత నాంపరంలో పోలీసుల దురంతాలు

లంచాలు, పట్టపగలు దోపిడీ, నాజీ హింసాకాండ అరెస్టులూ — పర్యంధాలు

నాంపరం గ్రామంలో రిజర్వుపోలీసులు తుపాకులు పేల్చి ... ఎంతో మందిని ... చేసినారు.

దేవుని మొక్కు డబ్బు కూడా హరించారు

ఇంటింటికీ కేవు బియ్యం ఒక అణా వసూలు

పెత్తందారుధాన్యానికి రక్షణ

పందుముపనలేని దావా

లాఠీలతో వళ్ళుగుల్ల అయ్యేటట్లు దెబ్బలు

ఎల్లి జానయ్యగారు, వెంకట నరసయ్యగారి వంపులో వున్నారనే అనుమానంతో ...

నర్సయ్య, వెంకయ్య, కిష్టయ్య గోవయ్య గార్ల వివిలేత ఇరుగుపొరుగు గ్రామాంలో అడవులలో కాలం గడుపుతున్నారు.

ఆంధ్రమహాసభ సభ్యుని అరెస్టు

ఆంధ్రమహాసభ కార్యకర్త అరెస్టు

రఘునాదపాలెం, ఆంధ్ర మహాసభ కార్యకర్త అయిన కామ్రేడ్ ... 14 వ తేదీన అరెస్టుచేసి పోలీసులు హుజూరునగరు తీసికొన్నారు. ... విపరీతంగా కొట్టి పోలీసులు వెంటవుండి గ్రామమంతా తిప్పారు.

పెంచికల దిన్నెలో అరెస్టులు

8 వ తేదీన ... క్యాంపువేసిన రిజర్వు పోలీసులు 5 గురు రైతులను అరెస్టు చేసి విపరీతంగా కొట్టి హుజూరునగరు జైలుకు పంపారు.

కొసవూపిరితో దాహమిమ్మని అడిగిన ఖైదీ గొంతునొక్కి చంపివేశారు

నాంపరంలో నాజీ నిజాం పోలీసుల దారుణ కృత్యాలు

నాంపరం కాల్పుల గురించి వివరాలు గత వారం ఇచ్చాం. తర్వాత యీ క్రింది విషయాలు తెలిశాయి.

కాల్పుల తర్వాత పోలీసులు, తుపాకి గుండ్లు తగిలి నేలకొరిగిన మెకుగు లప్పయ్య, గోవయ్యలను లారీలో వేసికొని సూర్యాపేటకు తీసుకు వెళ్ళారు గోవయ్యగారు మొదట చనిపోయినారని అనుకొన్నారు. కాని మార్గమధ్యంలో గోవయ్యగారికి కొంచెం స్పృహవచ్చి దాహం. దాహం అని సంజ్ఞ చేసినారట

జైళ్ళలోవున్నవారికి భోజనంకూడా పెట్టడంలేదు

విషంపెట్టి చంపుతారట

పోలీసు జులుం ముర్దాబాద్

చందుపట్ల ప్రజాప్రదర్శన

ఈ గ్రామంలో గ్రామపెత్తందారు గోవిందరావుగారి పుణ్యాన ఒక రిజర్వు క్యాంపు ఇది వరకేవుంది. రెండు రోజుల క్రితం ప్లాటూన్ మకాంవేసి ... అని ప్రయత్నంచేశారు. కాని సాధ్యంకాలేదు ... పెంచగానే "పోలీసుజులుం ముర్దాబాద్ ..."

విర్భంధంగా సామదాయిక జుల్మానాల వసూలు

ఆస్తుల జప్తులు

ఏప్రియల్ 15 వ తేదీన హుజూరునగరు తాలూకా సర్కిల్ ఇన్ స్పెక్టరు ... కొంతమంది రిజర్వు పోలీసులతో వెళ్ళి శ్రీయుత ది. రామక్రిష్ణారెడ్డి, కామ్రేడ్ ... ఎవరైనా ఆశ్రయమిస్తే 500 రూపాయల జరిమానా విధించబడుతుందని ...

బందేపల్లి గూడెంలో స్త్రీల మానభంగం

చీరెలు విప్పి, రవికెలు చించి స్త్రీలను అవమానించారు

బంజర్ దారు ప్రోత్సాహంతో నిజాం పోలీసుల అమానుష కృత్యాలు

ఏప్రియల్ 15 వతేదీన రిజర్వుపోలీసులు ఈగ్రామంపైకూడా దాడిచేశారు. అగుపడ్డవారి నెల్లా క్రూరంగా హింసించారు. పోదాలు అరెస్టులు చేశారు. స్త్రీలను మానభంగం చేశారు. తెల్లవారుఝామున 4 గంటలకే 60 మంది రిజర్వు పోలీసులు గ్రామాన్ని చుట్టుముట్టారు. అగుపడ్డవారినెల్లా పట్టుకొని క్రూరంగా హింసించారు. స్త్రీలు బైలుకు వెళుతుంటే పట్టుకొని చీరెలువిప్పడం, రవికెలు చించడం, మొదలగు అమానుష కృత్యాలు చేశారు. ...

ఇంకా ఇద్దరి, ముగ్గురు, స్త్రీలనుకూడా ఇదేవిధంగా అవమానపరచినట్లు తెలుస్తుంది. (వివరాలు తెలియలేదు)

గర్భిణీస్త్రీ అయిన కొక్కి వెంకయ్యగారి భార్యను "నీరక్తము చూపించమని విపరీతంగా కొట్టారు" ఇప్పుడీమె దెబ్బలబాధతో అవస్థ పడుతూంది.

ఇదేవిధంగా పోలీసులు, పురుషులు, స్త్రీలు అనే భేదంలేకుండా తమఇష్టమొచ్చినట్లల్లా ప్రజలను దౌర్జన్యాలకు గురిచేసి 25 మందిని అరెస్టుచేసి మళ్ళీ తీవ్రంగాకొట్టి తీసికెళ్ళారు.

అరెస్టయిన వారిలో దేవరకు కనకమ్మ అనే రైతు స్త్రీకూడా ఒకరు. ఆమెది 20 రూపాయల విలువగల బంగారపు కడియం ఒకటి పోయింది. తన కడియం పోయిందని చెప్పుకున్నందుకు కోపావేశంతో పోలీసులు ఆమెను అరెస్టుచేసి తీసికెళ్ళారు.

దాడుల సందర్భంలో బందెల్లిగూడెం పటేలు మియాకూడా పోలీసుల వెంబడి వుండడము గమనించదగిన విషయం.

తిమ్మాపురంపై దాడి

ఏప్రియల్ 16 వ తేదీ అర్ధరాత్రి, అకస్మాత్తుగా, 60 మంది రిజర్వుపోలీసులు తిమ్మాపురం గ్రామాన్ని చుట్టుముట్టి దాడి చేశారు. నాయకులకోసం, గ్రామంలోగల ఇండ్లన్నీ సోదా చేశారు. కంటికగుపడ్డవారినల్లా పట్టుకొని.విపరీతంగా హింసించారు స్త్రీలను చెరచటానికి ప్రయత్నం చేశారు. 100 గురిని అరెస్టుచేసి గ్రామాన్ని వదిలి వెళ్ళారు.

దొంగ కబుర్లు

ఏప్రియల్ ఉదయం 7 గంటలకే 20 మంది రిజర్వుపోలీసులు గ్రామం చేరుకున్నారు. "ప్రజలను నమ్మించి దాడులు ప్రారంభించాలి" అనే వీరి ప్లాను. ప్రజలందరిని బలవంతాన సమీకరించి, ఇలా వీరి బోధలు సాగించారు. "మేము ప్రజలను హింసించటానికి రాలేదు. నాయకులను అరెస్టుచేసి తీసుకొనిపోవటానికే వచ్చాము. మీ సహకారంకూడా అవసరం. కమ్యూనిస్టులు దుండగాలు చేస్తున్నారు. ..."

అర్ధరాత్రి వేళదాడి

స్త్రీలను చెరచడానికి ప్రయత్నం

ఈదాడికి కారణం ఏమిటి?

ఈ గ్రామ ప్రజలు, ఉద్యమంలేని గ్రామాలలో తమ సోదర ప్రజలు జమీందార్లు, పెత్తందార్లు, జాగీర్దార్లు, బంజరుదార్ల క్రింద పడేకష్టాలను చూస్తూ వూరుకోలేకపోయారు. ఒకరోజు, తమ గ్రామానికి సమీపంలోవున్న బందెల్లిగూడెంలో అక్కడి బంజరుదారైన వజీర్ మియా క్రింద ఆ గ్రామ ప్రజలు అనుభవించే కష్టాలను నివారణ చేయటానికి సంఘం స్థాపించారు. సంఘం స్థాపితం కావటంతోనే తాను చేసే దౌర్జన్యాలు అరికట్టబడతాయని మియాజీకో వెంటనే సూర్యాపేటకు వెళ్లాడు. రిజర్వును తీసికొచ్చాడు. ముఖ్యంగా తన గ్రామంలో సంఘం స్థాపితం కావడానికి కారకులైన తిమ్మాపుర గ్రామ ప్రజలపై దాడి చేయించాడు. పోలీసుల వెంట తాను ఉంది. ప్రజలను కొట్టించడంలోనే ఈ విషయం స్పష్టమవుతుంది.

బంజరుదారు కుట్రయే ఈదాడికి కారణం

బందెల్లిగూడెంపై దాడి అగస్మాత్తుగా జరిగింది కాదు.

14-4-47 వ తేదీన బంజరుదారు రంగయ్య, గోపయ్య, ఐచ్చయ్యగార్లనుండి లాక్కొన్న ఖుష్కి భూమితో పెంట తోలించటం మొదలుపెట్టారు. ఇది చూచి రైతులు సహించలేకపోయారు.

"ఇది మా భూమి, మీరు పెంట తోలించుటకు వీలు లేదు. మా భూమిని మేమే సేద్యంచేసుకుంటాము. ..."

వెంటనే బంజరుదారు సూర్యాపేటకువెళ్ళి అధికార్లకు లంచాలు కురిపించారు. తెల్లవారేసాటికి రిజర్వుదళంగు దిగనేదిగింది.

ఇది ప్రజలను అణచి పెత్తనం చలాయించటానికి బంజరుదారు చేసినకుట్ర.

సూర్యాపేట తాలూకాలో కాంగ్రెసునాయకుల ప్రచారధోరణి

ప్రజాసమస్యలను పరిష్కరించకపోగా ప్రజాసేవకులపై నిందలు

నల్లగొండజిల్లాలో నిజాం ప్రభుత్వం మిలిటరీదాడులు సాగించిన తర్వాత, రామానందతీర్థగారు ఆ జిల్లాలో పర్యటనం చేశారు. స్వయంగా పరిస్థితులు తెలుసుకొన్నారు. కాంగ్రెస్ ప్రజాసమస్యలను తీసుకొని పనిచేయనందున అచట తమకు పలుకుబడిలేదని గ్రహించారు. జమీందారీ వ్యతిరేకప్రజాసమస్యలపై పనిచేయడానికిని కొందరు కాంగ్రెసు ఆర్గనైజర్లను వేతనాలపై నియమించారు కాని వీరి ప్రచార ధోరణి ఎలావుందో చూడండి:

సూర్యాపేటతాలూకా చిలుపకుంటప్రాంతాలలో వెంకటనారాయణగారు కాంగ్రెసు ఆర్గనైజరుగ పనిచేస్తున్నారు కమ్యూనిస్టునాయకత్వాన ఉన్న గ్రామాలలో ఆయన ఇలా చెబుతారు.

"కమ్యూనిస్టులూ కాంగ్రెసువారు ఒకేభావముతో ఒకే ఆశయాలకై పనిచేస్తున్నారు"

కాని చిలుపకుంటకెళ్ళి ఇలా ఉపన్యసించ మొదలుపెట్టారు:

"కమ్యూనిస్టులనే అనుసరించితే కాల్పు ..."

గ్రామాధికారులు వేనకువేలు లంచాలు గుంజారు. ఇంతేగాక, కుటుంబ వ్యవహారాలలో జోక్యం కల్గించుకొనికూడా లంచాలు రాబట్టారు.

ఆయా గ్రామాలలో ఆంధ్రమహాసభ స్థాపించబడగానే పెత్తందార్లు వణికిపోయి తాము తీసుకున్న లంచాలను తిరిగి ఇచ్చివేయడం ప్రారంభించారు.

పెత్తందార్లు దిగివచ్చారు

తెలంగాణా రాయబార సభ్యులను నానా హింసల పాలుచేసిన అన్నారెడ్డి ప్రతాపరెడ్డి గత సంవత్సరం 22 వందల రూపాయలు వసూలుచేశారు. ఇపుడు 1400 రూపాయలు ఇచ్చివేశారు. వేపూరు పెత్తందారు 1500 రూపాయలు తిరిగి ఇచ్చివేశారు. ... గ్రామాధికారికూడా తాను తిన్న డబ్బు లెక్కగట్టి ముట్టచెప్పాడు. ...

ప్రజాసమస్యలపై కమ్యూనిస్టుల సేవ

చిలుపకుంటలో కాంగ్రెసు ప్రచారకుల వింతధోరణి

పార్టీ, ఆంధ్రమహాసభలు కృషి చేస్తున్నాయి.

ఈ పోరాటాలలో కాంగ్రెసు కార్యకర్తలు పాల్గొని ప్రజలు మన్ననపొందివుంటే, కమ్యూనిస్టులు సంతోషించి యుండేవారు. కాని కాంగ్రెసునాయకులు చేసినదేమిటి? ప్రతి పోరాటానికి అడ్డంకులు కల్పించుతున్నారు.

"మీరు కమ్యూనిస్టులను ఎందుకు రానిచ్చారు? మేం చచ్చిపోయారనుకున్నారా? మీకొంకేగదా మేం సూర్యాపేటలో వుండటం. తొందరపడి జండాలెందుకు ఎగురవేశారు? మీరు తీసివేస్తారా? లేదా? సర్కారువద్ద మంచిమంచి తుపాకులున్నాయి. మీరేం చేస్తారు? ఒక మిషన్ గన్ వదిలితే 5, 6 ఆమడలదూరం పోతుంది. కమ్యూనిస్టులు దొంగలు, కాకపోతే బయటకిరారేం. దొరలవద్దకు వాళ్ళు వెళ్ళరు. సర్కారువద్దకు వాళ్ళు పోరు. మేము వేగుగావెళ్ళి మాటాడుతాం" అంటూ నోటికివచ్చినట్లు మాట్లాడారు.

మితవాదినాయకులు అయినా రాములు, నర్సయ్యగారలు ఇలా జవాబుచెప్పారు.

"కమ్యూనిస్టులు దొంగలే అనుకొందాం. మీరిక్కడవుండి ఏంచేశారు. మాకు మొదట ఇండ్లు తెలిపించిందివాళ్ళు. మా భూములు మాకు వచ్చేమార్గం చూపారు. సరేయిక ఆ జెండాను "పీకివేస్తాం. మీరు నాయకత్వం వహించి మా భూములిప్పించండి. మీ వెనుకనేవుంటాం. మాకు మీ ఆదరువూ వుండాలి. మా భూములు మాకు రావాలి. ..."

... ఇలాంటి ప్రచారకులవల్ల స్టేట్ కాంగ్రెస్ ఉద్యమం బలపడకపోగా దేశముఖులతో రౌడీలతో పోలీసులతో చేయిగలిపే పరిస్థితికి వీరు దిగజారుతున్నారు.

కాశ్మీర్ నైజాం దురంతాల ఖండన

పౌర హక్కుల సర్వాలమైనవి

అఖిలభారత సంస్థాన మహాసభ తీర్మానాలు

ఈ క్రిందది రాత్రి అఖిలభారత సంస్థాన మహాసభలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదించబడినవి. కాశ్మీర్, హైదరాబాదులలో ప్రభుత్వ దౌర్జన్యంగూర్చి ఇలా తీర్మానించారు.

1. "కాశ్మీర్, హైదరాబాదుసంస్థానాలలోని పరిస్థితి రాను రాను దారుణమైనందుకు ఆందోళన చెందుతున్నాము. అంతర్యుద్ధము, అభివృద్ధి పూర్తిగా ఆగిపోయినవి.

హైదరాబాదులో రైతుల దుస్థితి

అక్కడి శాసనసభలకు ప్రజా ప్రాతినిధ్యం లేదు

స్వతంత్ర భారతమునుండి ఈ సంస్థానాలు విడిపోకూడదు

తిరువాంకూరులో కార్మికులపై నిర్బంధం

వరికోటరాజు ద్రోహం

బూటకపు సంస్కరణలు

చిన్న సంస్థానాలు రాష్ట్రాలలో చేరిపోవాలి

భోపాలు నవాబు నిరంకుశ పాలన

ఈ మంత్రులు ప్రజా ప్రతినిధులు కారు

జాగీర్లను రద్దు చేయాలి

నిర్బంధవిధానం పెంగింది

జాగీర్లను రద్దు చేయాలి

సంస్థాన రక్షణ చట్టాలు తీసివేయాలి

సంస్థాన రక్షణచట్టం రద్దుచేయాలి

జమీందారీ - పెట్టుబడిదారుల సమ్మేళనం

భూమి రైతు-దేనని ప్రకటించాలి

(12) "ఉత్తర హిందూస్థానంలోని సంస్థానాలలో, ముఖ్యంగా రాజపుటానాలో రైతు పోరాటాలు సాగుతున్నవి. అక్కడ భూమి రైతుకే చెందినదన్న సూత్రాన్ని గుర్తించాలనీ, జమీందారీ విధానాన్ని రద్దు చేయాలనీ కోరుతున్నాము."

విద్యార్థులను సమీకరించాలి

షేక్ అబ్దుల్లా దినోత్సవం జరపాలి

స్థాయిసంఘ నిర్మాణం

సంస్థానాధీశులతో రాజీపోరాట

"చేరినగాం" రాజీనామా లేకున్నా అంగీకారం

పోతునూరు మొఖాసా రైతులకు జిల్లా కాంగ్రెసు నాయకుల ద్రోహం

రైతుల భూములపై మొఖాసాదారు దురాక్రమణ

చింతలపూడి తాలూకా పోతునూరు మొఖాసాదారు - రైతులను భూములనుండి దౌర్జన్యముగా తొలగించి, సుమారు 600 ఎకరాల రైతు భూములను 1400 లకు నైజాంనుండి వచ్చిన రెడ్డిగారికి అమ్ముకొన్నారు. కాని రైతులు ఈ అన్యాయాన్ని సాగనీయక 2 సంవత్సరములనుండి ...

యార్లగడ్డ రంగనాయకులు

హైదరాబాదు కార్మికుల విజయం

నైజాం రాక్షసత్వం

కామ్రేడ్ ధర్మభిక్షం ప్రమాదస్థితి

బ్రిటిష్ ప్రాంత ఆంధ్రులపై నైజాంపోలీసుల దుండగాలు

కాంగ్రెసు మంత్రివర్గం వెంటనే జోక్యం కలుగజేసుకోవాలి

[నైజాం ప్రభుత్వం తన పొలిమేరలలోనున్న బ్రిటిషు ఆంధ్ర ప్రాంతంలో విచ్చలవిడిగా విహరించుచూ అరెస్టులు, సోదాలు, దౌర్జన్యాలు సాగింపుకొంది. దీ. కీ మద్రాసు పోలీసులు బాగా సాయపడుతున్నారు. నైజాంలోకి ... బ్రిటిషు ప్రాంత ఆంధ్రులపై అనేక దౌర్జన్యాలు కావించబడుతున్నాయి. ...]

కాంగ్రెసువాదిపై దౌర్జన్యం

మునగాలరైతునాయకునిఅరెస్టు

బెజవాడతాలూకా వ్యవసాయకూలీసభ

ఏప్రిల్ 28 న, నెప్పల్లిలో ...

అధిక వస్త్రోత్పత్తికి ప్రభుత్వ ఆటంకం

చేనేత కాంగ్రెసు విచ్ఛిన్నకరపాత్ర

పారిశ్రామికునికి న్యాయమైన మజూరీ, ప్రజలకు సరిపడే బట్ట ఉత్పత్తికి ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘ సూచనలు

ప్రకాశం మంత్రివర్గం పోయింది. రెడ్డి గారి మంత్రివర్గం వచ్చింది. కాని వస్త్ర సమస్యలో మార్పు రాలేదు.

చేనేత కాంగ్రెసు చరిత్ర

ప్రస్తుత క్లిష్ట పరిస్థితి

చేనేత కాంగ్రెసు దృక్పథం

ఆం. రా. చే. పా. సంఘ దృక్పథం

దోపిడీని ప్రోత్సహించే ప్రభుత్వ విధానం

ఏది ప్రతిబంధకం?

మోసపోవద్దు

నూలు తక్కువిచ్చి - కూలి తక్కువిచ్చి

దోపిడీదార్లను మిన్నహాయించితే మిగతా ప్రజానీకమూ - ఏ వృత్తిలో వున్నవారైనా

(మిగతా 11 వ పేజీలో)

లక్షలాది ప్రభుత్వోద్యోగులకు నిరుద్యోగ ప్రమాదం

పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ నిరాకరణ

ప్రభుత్వోద్యోగులు చాలమంది నేడు నిరుద్యోగ పిశాచికి ఎర కాబోతున్నారు. బెంగాలు రాష్ట్ర ట్రేడుయూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు మృణాళకాంతిబోసు ప్రకటన ప్రకారం, మిలిటరీ అకౌంట్సు గుమాస్తాల్లో నూటికి 75 మందిని ఉద్యోగాలనుండి కొద్దికాలంలో తొలగించబోతున్నారు. వారిని ఉద్యోగాలనుండి తొలగించడం ప్రారంభమైంది కూడా.

గత ఆగస్టులో వారు సమ్మె చేసినప్పుడు, కేంద్ర ప్రభుత్వంలో కాంగ్రెసు ప్రభుత్వం రాగానే వారి కష్టాలు తీర్చగలమని పండిత నెహ్రూ హామీ ఇచ్చారు. వారు అధికారంలోకి వచ్చి 7 మాసాలు దాటినప్పటికీ, మిలిటరీ గుమాస్తాల కష్టాలేమీ తొలగలేదు.

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు యస్. ఎ. డాంగే ...

ఇది గత జూన్ నెలలో జరిగింది.

పి. బి. రంగనేకర్

ఊటుకూరు రైతులపై

రిజర్వు దళాల అఘాయిత్యాలు

స్టేట్ సామ్ముతిని ప్రజలను హింసిస్తున్నారు

15 వ తేదీ ఉదయం 6 గంటలకు మాదిగ గూడెమును చుట్టుముట్టింది ...

నల్లగొండజిల్లాపై సైనికదాడుల సన్నాహాలు

నల్లగొండ జిల్లాలో రైతు పోరాటం రక్తపు టేరులలో ముంచివేయడం ప్రభుత్వం తరఫున నల్లగొండ జిల్లాపై దాడికి సిద్ధమౌతోంది.

సూర్యాపేటలో 2000 మంది క్యాంపు వేశారు. ...

పై-చెకల దిన్నెలో పోలీస్ కమీషనర్

చేనేత వస్త్రాలు

(10 వ పేజీ తరువాయి)

గాజుల్లంక యోధులకు

దివితాలూకా కమ్యూనిస్టు కమిటీ జోహార్లు

క్రూర జమీందారీ విధానానికి ఆహుతియైన గాజుల్లంక రైతు వీరులకు, వీరాంగనలకు ఇవే మా జోహార్లు.

తల్లీ! వియ్యమ్మా!

వీర యువకా! సుబ్బారావూ!!

సోదరా! ...

వీరమాతలారా! ...

... నెరవేర్చావు! ... ఆ గడ్డపైనే ఒరిగిపోయావు! వీర మరణం పొందావు!

★

... మేము నెరవేర్చ ప్రతిజ్ఞ చేస్తున్నాం!

విప్లవాభివందనాలతో,

దివితాలూకా కమ్యూనిస్టు కమిటీ

విచారణకమిటీ రాకుండా చేయడానికి బ్రహ్మయ్య కుట్ర

బందరు, ఏప్రిల్ 26

ప్రజాభిప్రాయం ఎట్టకేలకు ఫలించింది. గాజుల్లంకనుండి అదనపు పోలీసు దళాలను తొలగించివేశారు. శ్రీకాకుళంలో మాత్రం ఇంకా కొద్దిమంది వున్నారట.

గాజుల్లంక కాల్పులకు గల జమీందారు ప్రోత్సాహం ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. కాల్పులు జరిపిన నాటిరాత్రి అప్లటూరు వద్ద అధికంగా తూటాలున్నాయట. వందలకొద్ది తూటాలు విచ్చలవిడిగా వారు కాల్చివట్లు తెలుస్తూంది. ఈ అదనపు తూటాలన్నీ ...

బ్రహ్మయ్యగారి కుట్ర

సమధర్మం స్థాపిస్తాం

మా ప్రాణాల్ బీజాలుగ
పండించిన పత్తికోచి
విడుదుగా మాగుండెలకు
తుపాకిగుండ్లు పంపావా!

మా ఆకావ్వప్పాలు
పసికూనల దొంగిలించి
ఇక్కవాళ్ళు కొల్లగొట్టి ...

ధాన్యసేకరణను ప్రభుత్వమే సాగించాలి

కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాలలో ధాన్య సేకరణ విధులను క్రయ విక్రయ సంఘాలనుండి తొలగించి ధాన్యం మిల్లు యజమానులకు, వర్తకులకు అప్పగిస్తూ మద్రాసు ప్రభుత్వం 23–4–47వ తేదీన జి.ఓ. ప్రకటన గావించింది క్రయ విక్రయ సంఘాలు ధాన్యసేకరణ గావించుటలో విఫలమగావటంవల్ల ఈ ధన్య [illegible] తేవాల్సి వచ్చిందని ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడింది.

సంఘస్థాపనలో అవకతవకలు

క్రయవిక్రయ సంఘాలు స్థాపించేప్పుడు వాటి [illegible] వ్యతిరేక [illegible] మేము [illegible] సంఘాల [illegible] వుంచడం హెచ్చుమంది పేద రైతాంగం, వ్యవసాయ కార్మికులు యీ సంఘాలలో చేరలేకపోయారు. షేరు 11రు 8/౦ కు తగ్గించమని మేము యిచ్చిన సూచనను అప్పటి కాంగ్రెసు మంత్రివర్గం అంగీకరించలేదు. షేరుధనం పేదప్రజలకు అందుబాటులో లేకుండా పోగా, షేరుధనం కట్టుకోగల రైతులలో గూడ యీ సంఘాల పెద్దవుళ్ళు [illegible] రేకెత్తించలేకపోయాయి. ఈ సంఘాలకు ప్రభుత్వం గ్యారంటీ యివ్వటానికి పదే పదే నిరాకరిస్తూ వచ్చింది. అందుచేత రైతులలో సహజంగా యీ సంఘాలంటే కమ్మ [illegible] ఉపయోగపడే ప్రజా సంఘాలుగా నమ్మకం కుదరలేదు. ఈ కారణంవల్లనే 10 కోట్లు షేరుధనంతో సంఘాల [illegible] ప్రభుత్వం నిర్దేశించిన [illegible] మాత్రమే వసూలు అయింది. అది కూడ ప్రభుత్వోద్యోగులు యుద్ధసందర్భంగా [illegible] గావించేప్పుడు [illegible] వసూలు అయింది. ఈ డైరెక్టర్లు [illegible] షేరుహోల్డర్లచేత యెన్నుకోబడలేదు. ప్రభుత్వోద్యోగులే డైరెక్టర్లుగా నియమించారు.

డైరెక్టర్లుగా దొంగవర్తకుల నియామకం

ఈ నియామకంలో చాల అన్యాయాలు జరిగాయి. ప్రజాసేవకులైన పార్టీవారికి యీ పదవులు [illegible] అంతేగాదు, చాల సంఘాలలో దొంగవ్యాపారం చేసేవారు, ప్రజాద్రోహులైన ధనిక భూస్వాములు డైరెక్టర్లుగా [illegible] కొన్ని సంఘాల డైరెక్టర్లు దొంగ వ్యాపారము గూడ సాగించారు.

వాటన్నిటి ఫలితంగా క్రయవిక్రయ సంఘాలు ప్రజలందరి గౌరవాన్ని పొందలేదు. ధాన్యసేకరణ విధులలో విఫలమయ్యాయంటే ఆశ్చర్యమేమీలేదు. ఈ విషయంలో ప్రకాశం మంత్రివర్గాన్ని మేము హెచ్చరిస్తూనే వచ్చాం. పేదప్రజలందరూ చేరడానికి వీలుగా వుండేట్లు షేరుధనం రు 5 కు తగ్గించమన్నాం. డైరెక్టర్లను వాటాదారులే ఎన్నుకోవాలిగాని నిరంకుశ ప్రభుత్వోద్యోగులు నియమించరాదని హెచ్చరించాం.

ధాన్యసేకరణ విఫలత

ఈ సంఘాలలో ప్రజలకు పూర్తి విశ్వాసం కల్పించేందుకు యీ సంఘాల నష్టానికి పూచీ వుంటానని గ్యారంటీ యిమ్మని ప్రభుత్వాన్ని కోరాం. కాని ప్రకాశం మంత్రివర్గం వీటన్నిటినీ వరుసకు చేయలేదు. నిరంకుశ ప్రభుత్వోద్యోగుల పెత్తనాన్ని కల్పిస్తూ [illegible] ప్రకాశం మంత్రివర్గానికి [illegible] పుంటేగా మరి!

ఈ పరిస్థితులలో క్రయవిక్రయ సంఘాలు ధాన్య సేకరణ విధులను నెరవేర్చడంలో విఫలమయ్యాయి. ఈ సంఘాలను పునర్నిర్మించకుండా ధాన్యసేకరణను వాటి చేతుల్లో వుంచడం ఎలాగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం తప్ప మరేమీగాదు. అందుచేత ధాన్య సేకరణవిధులను ప్రస్తుతం క్రయవిక్రయ సంఘాల నుండి తొలగించడం న్యాయమైనదే.

కొత్త మంత్రి విధానం నిష్ప్రయోజనం

కాని, రెడ్డియార్ ప్రభుత్వం మరొక గాథలోకి పోతూంది. క్రయ విక్రయ

మిల్లు యజమానులపై ఆధారపడితే క్షామంతప్పదు

సంఘాలకు ధాన్యసేకరణ విధులను తొలగించి తిరిగి ధాన్యం మిల్లుయజమానులకు, వర్తకులకు అప్పగించడం దుర్మార్గమైంది దూలాన్ని మెత్తుకోవడం తప్ప మరేమీగాదు.

ధాన్యసేకరణకు ప్రభుత్వం మిల్లు యజమానులు, వర్తకులపైన ఆధారపడుతూ రావడం ఇదేమీ మొదటి సారి కాదు. ధాన్యం కంట్రోలు, రేషనింగు పెట్టినప్పటినుండి అన్వయార్ల ప్రభుత్వం క్రింద యీ పంధాయే అవలంభించబడింది. దాని ఫలితంగా ధాన్య సేకరణ జయప్రదంగా లేదు సరికదా దొంగ వ్యాపారం అధికమైంది. కరువు కాటకాలు తీవ్రమై రాయలసీమ, మలబారు జిల్లాలలో 30 వేలకు పైగా బలి అయ్యారు. ప్రకాశం మంత్రివర్గం యేర్పడ్డ తరువాత గూడ ధాన్య సేకరణకు మిల్లుయజమానులపైనే ఆధారపడింది. దొంగవ్యాపారాన్ని ఆపలేదు.

ఈ కాలంలో కారుచౌక ధరలకు రైతులనుండి మిల్లుయజమానులు, వర్తకులు కొని దొంగవిల్వలు చేస్తున్నారు. నిర్ప దవర్తకులతో ధాన్య సేకరణకు పేద రైతులపై ప్రభుత్వోద్యోగులు వద్దారు. అంతే గాకుండా ధాన్యసేకరణ జయప్రదంగావడం లేదని పేద రైతులంతా ధాన్యాన్ని అమ్ముకున్నతరువాత లోసను విధానం ప్రవేశపెట్టి దొంగవిల్వలు చేసిన ధనిక భూస్వాములకు మిల్లు యజమానులకు, వర్తకులకు అధిక లాభాలు చేకూర్చబడ్డాయి. ఈ సంవత్సరం వంటకు ధరలు ప్రకాశం మంత్రివర్గం నిర్ణయిస్తూ ధాన్యానికి ధర తగ్గించి బియ్యానికి బియ్యానికి ధర హెచ్చించి రైతులకు ఘోరమైన అన్యాయం చేయడం అందరూ ఎరిగిన విషయమే. ఇవన్నీ అయ్యాక క్రయ విక్రయ సంఘాలంటూ కాలయాపన చేయడం, అశ్రద్ధగా నేను ధాన్య సేకరణకు యీ గతి పట్టడం అందరికి తెలిసిన విషయమే.

ఇవన్నీ యెందుకు జరిగాయి? ధాన్య సేకరణ సమస్యను అద్వైయార్ల ప్రభుత్వం వలెనే కాంగ్రెసుప్రభుత్వంగూడ పరిష్కరించ ప్రయత్నించింది. ధాన్య సేకరణ జయప్రదం గావటానికి మిల్లు యజమానులపైనే ఆధార పడింది.

రైతు పండించే ధాన్యానికి న్యాయమైన ధర ఇవ్వ నిరాకరించింది. మిల్లు వర్తకులకి అను కూలంగా ధాన్యం ధరలు నిర్ణయించబడ్డాయి. రైతుకు కావలసిన బట్ట, ఇనుప పనిముట్లు వగైరా వస్తువులను కంట్రోలు రేట్లకు సరఫరా చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోలేదు. పైగా ఈ వస్తువులతో విపరీతంగా జరిగే దొంగవ్యాపారాన్ని అరికట్టలేదు. ధాన్యం దొంగవ్యాపారాన్ని అపుచేయలేదు. దొంగ మార్కెటుకు వ్యతిరేకంగా పోరాడే ప్రజా సేవకులను జైళ్ళలో బంధించింది. నిరంకుశ ఉద్యోగులను పోషించింది. దొంగవ్యాపారం సాగించి అధికలాభాలు గడించిన మిల్లు వర్తకులపై ధాన్యసేకరణకు ఆధారపడింది. అతిలి మాటలచేత మారిపోయే పేద ప్రజానీకం దొంగవ్యాపారుల దోపిడీకి గురికావలసి వచ్చింది.

కరువును పెంచేది దొంగవర్తకులే

మాజిసంగా ఏర్పడ్డ రెడ్డియార్ మంత్రి వర్గానికి యీ విషయాలన్నీ తెలియకపోవు. అయినప్పటికీ, ఉన్నదానికంటెగూడ కరువు కృత్రిమంగా పెంచుతున్న దొంగ వ్యాపారస్తుల చేతుల్లోనే మరల ధాన్య సేకరణ పెట్టడానికి రెడ్డియారుమంత్రివర్గం నిర్ణయించింది. ఆహారకొరత మరీ తీవ్రంగావున్న యీరోజులలో ధాన్యసేకరణను మిల్లుయజమానుల, వర్తకులచేతుల్లో పెట్టడం యెంతో ప్రమాదకరం. ప్రభుత్వం ధాన్యంసప్లయి అర్డరుకు అందాలు పెట్టి మిల్లుయజమానులు తాము సేకరించిన ధాన్యంలో కొంతభాగాన్ని దొంగ మార్కెటుకు దాటవేయడం పరిపాటైపోయింది. రేషను షాపులకు సరఫరా అయ్యేది మిల్లువర్తకులు సేకరించిన ధాన్యంలో ఒక భాగం మాత్రమే. తక్కిన ధాన్యాన్ని దొంగమార్కెటులో అమ్ముకొని మిల్లువర్తకులు విపరీతంగా లాభాలు గుంజుతున్నారు. ఈవిధంగా వున్నదానికంటెగూడ

ధాన్యం ధరలు పెంచాలి
కరువు నివారణకు కలిసి పనిచేయాలి

కరువును యీ దొంగమిల్లు వర్తకులు హెచ్చుచేస్తూ వుండటం అందరికీ తెలిసిన విషయమే. అలాంటప్పుడు ప్రభుత్వం మరల మిల్లువర్తకులకే ధాన్యసేకరణబాధ్యత అప్పగించడంవలన పరిస్థితులు ఏమీ చక్కబడవు. దొంగవ్యాపారం అరికట్టబడదు, కరువు తీవ్రత తొలగదు.

ధరల నిర్ణయంలో అక్రమం

ధాన్యసేకరణ బాధ్యతను మిల్లు యజమానుల చేతుల్లో పెట్టడానికి నిర్ణయించడమే గాకుండా, ధాన్యంధరను బస్తా 1కి రు. 11 ల వరకు పెంచాలనే న్యాయమైన కోర్కెను కూడా రెడ్డియార్ మంత్రివర్గం నిరాకరించింది. ధాన్యసేకరణకు, రైతు పండించే పంటకు న్యాయమైన ధర యివ్వడమే ప్రధానం. తక్కువ ధరలు పెంచాలని తనకు యిష్టమున్నా కేంద్రప్రభుత్వం అందుకు అంగీకరించడం లేదని నేరాన్నంతా కేంద్రప్రభుత్వంపైకి నెట్టివేసింది. ఇదేసాకును ప్రకాశం మంత్రివర్గంగూడ చెప్పి అటుతరువాత మిల్లుయజమానులకు అనుకూలంగా ధాన్యానికి ధర తగ్గించి బియ్యానికి ధర హెచ్చించింది. కాని వాస్తవమేమిటి? కేంద్ర ప్రభుత్వం బియ్యానికివున్న సీలింగురేటును హెచ్చించడానికి అంగీకరించడంలేదు. కాని మేము కోరేది బియ్యానికి సీలింగురేటు మార్చకుండానే ధాన్యానికి బస్తా 1కి రు 11–0–0 ల రేటు పరివర్తనే. యివ్వవచ్చునని యిదివరలో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం యెన్నో పర్యాయాలు రుజువు చేసింది. అలాంటప్పుడు బియ్యం రేటు మార్చకుండా ధాన్యం ధర బస్తా 1కి రు 11–0–0లకు పెంచవచ్చుగా? కేంద్రప్రభుత్వం అడ్డురాదుగా? అందుచేత పదేపదే కేంద్రప్రభుత్వం ధాన్యంధర పెంచడానికి అంగీకరించడం లేదనేది సాకుగా సూత్రమే తయారైంది. మిల్లుయజమానులకు కాంగ్రెసు మంత్రివర్గం చూపుతున్న లొంగుబాటును కప్పిపుచ్చుకోవడానికి దీనిని ఒకవాదంగా తరచుతరచుగా తెస్తున్నారు.

ధాన్యసేకరణకు సరియైన మార్గం

అందుచేత యీ క్రింది విధంగా ధాన్య సేకరణకు పూనుకోవాలని కాంగ్రెసు మంత్రివర్గాన్ని కోరుతున్నాం

(1) ధాన్యసేకరణబాధ్యతను ప్రభుత్వమే నేరుగా తీసుకోవాలి మిల్లు యజమానులకు ఈ బాధ్యత అప్పగించరాదు. ప్రజలతో సంబంధంలేని నిరంకుశ ధాన్యసేకరణ, రెవెన్యూ ఉద్యోగులతో ధాన్యసేకరణను సాగించడానికి పూనుకోరాదు. ప్రజా సహకారాన్ని పూర్తిగా తీసుకోవాలి. ఇప్పుడున్న ఆహార కమిటీలను అన్నివర్గాల ప్రతినిధులతో పునర్నిర్మించి వాటి పూర్తి సహకారంతో ధాన్యసేకరణను సాగించాలి. ధాన్యసేకరణ అధికారమంతా యిలా పునర్నిర్మించిన ఆహారకమిటీలకు యివ్వాలి. ధాన్యంసప్లయి ఆఫీసర్లు ఆహారకమిటీల సలహాలపై పని చేయాలి. ఆహారకమిటీలు తయారుచేసిన ధాన్యసేకరణ లిస్టుల ప్రకారం ధాన్యాన్ని సేకరించాలి.

(2) బస్తా 1కి రు 11–0–0 ల చొప్పున ధాన్యాన్ని ఖరీదు చేస్తామని ప్రభుత్వ ఏజెంట్లు కొంటారని ప్రభుత్వం ప్రకటించి ఆ రేట్లు ప్రకారం ధాన్యసేకరణ చెయ్యాలి. ధాన్యానికి ఇలా ధర పెంచుటతోపాటు, రైతుజీవితానికి అవసరమైన గుడ్డ, యినుప పనిముట్లు వగైరా వస్తువులను ప్రభుత్వం సప్లయి చేయడానికి బాధ్యత తీసుకుంటుందని ప్రకటించాలి.

(3) ప్రతి గ్రామములోను స్వంత పెట్టుబడితో పనిచేయడానికి తయారైన ధాన్యం కొనుగోలు ఏజంటును ప్రభుత్వం తరపున ఆహార కమిటీ సిఫార్సుతో వెంటనే నియమించాలి. ఆహార కమిటీ యిచ్చిన లిస్టు ప్రకారం రైతులనుండి ధాన్యాన్ని సేకరించి ప్రభుత్వానికి యెప్పటికప్పుడు అప్పగించాలి. ఆహార కమిటీ గ్రామములో సేకరింపబడిన ఒక్క గింజకూడ దొంగమార్కెటులోకి పోకుండా బాధ్యత వహించాలి.

(4) ఆహార ధాన్యంలో దొంగవ్యాపారాన్ని గావించే మిల్లుయజమానులు, వర్తకులను కఠినంగా శిక్షించాలి. ఆహార కమిటీలు [illegible] ప్రజాసంఘాలు ప్రభుత్వ దృష్టికి దొంగవ్యాపారం గూర్చి చేసే ఫిర్యాదులన్నిటిని ఎట్టి ఆలస్యం లేకుండా ప్రభుత్వం చర్య గైకొనాలి.

(5) ఆహార సమస్యా పరిష్కారం కొరకు పనిచేయడానికి, ధాన్య సేకరణ పన్యమానికి తోడ్పడానికి ప్రజారక్షణచట్టం క్రింద అరెస్టు గావించబడిన ప్రజా సేవకు లందరినీ తక్షణమే విడుదల చెయ్యాలి.

ఆహారసమస్యా పరిష్కారానికి అందరూ ఐక్యమవ్వాలి

నేడు ఆహారసమస్య భీషణ రూపం దాల్చింది విశాఖపట్నం, రాయలసీమజిల్లాలలోను, కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాలలో తిండిగింజలు దొరకక మలమల మాడిపోతున్నారు రూపాయికి సేరుబియ్యం కాడికి దొంగమార్కెటులో అమ్ముతున్నారు. కొన్నాలు గూడ దొంగమార్కెటు రేట్లకు తప్ప దొరకడంలేదు. రేషను షాపులలో దాదాపు ఒక నెలనుండి ఆహారపదార్థాలు నిల్వలు అయిపోయాయి. మన తెలుగువారు పరోపకారపరాయణత తెలుగుజాతి పరిణమించకుండా వుండాలంటే అన్ని రాజకీయపక్షాలు, ప్రజాసంఘాలు కలిసిపనిచేయాలి. ప్రజలకు తిండిపెట్టాలి. ఆహారసమస్యాపరిష్కారానికి అందరం ఐక్యంగావాలి.

కాని, యిటీవల ప్రకాశం మంత్రివర్గం పడిపోయినతరువాత కాంగ్రెసులో పార్టీ కక్షలు ప్రబలమయ్యాయి. ముఠా రాజకీయాలకు ప్రాబల్యం యిస్తున్నారు ప్రజాసేవను మర్చిపోయారు.

ప్రకాశంగారి బెదిరింపు

బస్తా 1కి రు 6 లు బోనసు యివ్వకపోతే రక్తపాతం అవుతుందని యిటీవలనే రెడ్డియారు ప్రభుత్వాన్ని ప్రకాశంగారు బెదిరించారు. ప్రకాశం మంత్రివర్గం అధికారంలో వుండగా ధాన్యానికి ధర తగ్గించారు. అంతేగాకుండా బియ్యానికి ధర పెంచారు. ధాన్యంధర పెంచడానికి మకరాం అంగీకరించ లేదు. కాని ప్రధాని పదవి పోయిన తరువాత ప్రకాశంగారు ఆరు రూపాయల బోనసు యివ్వమంటున్నారు. యివ్వకపోతే రక్తపాతం అవుతుందని బెదరిస్తున్నారు కమ్యూనిస్టులు దౌర్జన్యాలు చేస్తున్నారనే సాకుతో మద్రాసు ప్రజలపై ప్రజారక్షణ చట్టాన్ని తీసుకొచ్చి పెట్టిన అహింసావాదులైన ప్రకాశంగారు నేడు తన ప్రధాన మంత్రిపదవి పోయిన తరువాత రక్తపాతం అవుతుందని కాంగ్రెసు మంత్రివర్గాన్ని బెదిరిస్తున్నారు. ఆయన అహింసావాదులలో వున్న నిజాయితీ యిదేనా? అధికారంలో వుండగా మిల్లు యజమానులకు లొంగిపోయిన ప్రకాశంగారు యీనాడు ఆరు రూపాయల బోనసు ఇవ్వమంటున్నారంటే అదంతా రైతులపైన ప్రేమచేతనేనా? ప్రకాశంగారి ప్రచారంలో పార్టీకక్షలు, ముఠా రాజకీయాలు తప్ప రైతులపై ప్రేమేమీ లేదు. ప్రజలకు యింత తిండిపెట్టే మార్గమే లేదు. ప్రజలను మరింత ఆహార కరువుకు గురిచేస్తుంది.

రంగాగారి ముఠా రాజకీయాలు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ అధ్యక్షుడు రంగాగారు కూడ ఇటీవల ముఠా రాజకీయాలను ప్రయోగిస్తున్నారు. బస్తా 1కి రు 13 ల వరకు ధాన్య ధర పెంచకపోతే ధాన్య సేకరణ చేయవచ్చినప్పుడు సత్యాగ్రహం చేయమని రైతులకు సలహా ఇస్తున్నారు. ప్రకాశం మంత్రివర్గం వున్నప్పుడు ధాన్యం ధర అన్వయార్ల ప్రభుత్వంనాటి ధరకంటె [illegible] తగ్గించారు. కాని రంగాగారు అప్పుడు సత్యాగ్రహం చేయమని రైతులను కెప్పగా [illegible] పైగా ధాన్యానికి న్యాయమైన ధర [illegible] ఆందోళన చేస్తున్న రైతుసంఘ [illegible] కమ్యూనిస్టులను 'దౌర్జన్యకారులు' [illegible] మంత్రివర్గాన్ని పడద్రోయడానికి [illegible] రెచ్చగొడుతున్నారని [illegible] అందుచేత [illegible] ప్రయోగం చేయడం సరియైనదనే [illegible] ప్రకాశం మంత్రివర్గపు ప్రజావ్యతిరేక [illegible] అన్నింటిని సమర్థించారు. కాని ఆహారకరువు తీవ్రంగా వున్నప్పటి [illegible] లకు తిండి అందించేబాధ్యత [illegible] లేదు. రెడ్డియారు ప్రభుత్వంపై తిరుగు [illegible] చేయడమే ప్రధానమైంది. బస్తా [illegible] రు 13 ల ధర వచ్చేంతవరకు రైతులు సత్యాగ్రహం చేయమంటున్నారు. [illegible] రైతు నేమంటారా? లేక ముఠా రాజకీయ [illegible] అంటారా?

దేశభక్తులకు విజ్ఞప్తి

సత్యాగ్రహం చేయడంవలన ధాన్యం ధరలు పెరగవు. కరువుచేత మాడిపోతున్న పోషక ప్రజలకు తిండి అందకపోవడం తప్ప [illegible] కరువు వాతబడకుండా కాపాడుకోవాలి. అప్పుడే ఉలిష్టమైన ఉద్యమాన్ని నిర్మించగల్గుతాం. కరువుకాలంలో తోడ్పడిన రైతుల కోర్కెలు తీర్చేందుకు ప్రజలందరూ [illegible] దలతో పనిచేస్తారు.

మంత్రివర్గంపై ఒత్తిడి తెస్తాము. అవిధంగా రైతుకు న్యాయమైన ధరలు వస్తాయి. ప్రజలకు కరువు ప్రమాదం తప్పుతుంది.

కాబట్టి పోషక దేశభక్తులు, రైతాంగం, కాంగ్రెసు నాయకులు కరువుప్రాంతాల ప్రజల యెడల తమకున్న కర్తవ్యాన్ని విస్మరించి పార్టీలను రెచ్చగొట్టుమన్న విషయాన్ని గ్రహించాలి. వాటికి దూరంగావుండి, ముఠా రాజకీయాలకు స్వస్తి చెప్పాలి. కరువు ప్రజలకు తిండి అందిచేయడానికి అందరం ఐక్యం కావాలి. ధాన్య సేకరణ జయప్రదంగావడానికి మేము సూచించిన సూచనలను ప్రభుత్వం అంగీకరించేందుకు మంత్రివర్గంపై తీవ్ర ఆందోళన గావించాలి. ధాన్యసేకరణ జయప్రదమయ్యేందుకు అందరూ తోడ్పడాలి.

గుంటూరులో క్షామం

(1 వ పేజీ తరువాయి)

గ్రహం చేసే అవకాశమున్నదని రంగాగారు చెప్పితే [illegible] తెలుసుకుంటామని. [illegible] గౌరవ [illegible] అనుచితం. రంగాగారి అభిప్రాయం చేస్తే బయట వారేకాక సభలో [illegible] చాల మందిమి ఆయనను అనుసరిస్తాం.

గుంటూరు జిల్లాలో [illegible] మంత్రివర్గాన్ని పడగొట్టడానికి పూనుకున్న కొందరి కుట్రల వల్ల కొత్తసంఘాలు సరిగా పనిచేయలేదు. ఈ సంఘాలలో చేరవద్దని, ప్రకాశం మంత్రివర్గం త్వరలో పడిపోతుందని, అప్పుడు సంఘాలనే ఎత్తివేస్తారని వారు ప్రచారం చేశారు. ఈ ముఠా నాయకులు ఈ మధ్య ఢిల్లీ కెళ్ళి ఈ ప్రాంతాలకు వచ్చారు. అప్పుడు ఈ సంఘాలను, వాటి స్థాపకులను ఆయన దుయ్యబట్టారు. [illegible] తెలిసినవారు మరెవ్వరూ లేనట్లు [illegible] వెక్కిరించారు. ఆయనపేరు [illegible] పట్టాభి సీతారామయ్య.

"ఆయనను [illegible] మరో వాక్యరు తోడు అయ్యారు. ఆయన మాటలు విని [illegible] చేయడానికి ఈ రెండో వాక్యరు చాల తటపటాయించారు. కాని చిన్నరాత్రిలో ఆ పనికాస్తా పూర్తిచేశారు. [illegible] జిల్లాలలో కూడ కొత్తసంఘాలు ధాన్యసేకరణ చేయరాదన్నారు.

తర్వాత ప్రకాశంగారు తన మంత్రి వర్గాన్ని పడగొట్టేందుకు వ్యతిరేకులను దుయ్యబట్టారు. పార్టీ నియమాలను [illegible] రంగాగారికి తమ్ము పడగొట్టారని, ఈ ముఠాలను అనసు వ్యతిరేకంగా కూడగట్టిన ప్రముఖులే ప్రధానమంత్రి అయ్యారని ప్రకాశంగారు అనుకున్నారు. ఈ ముఠాల ధోరణి చూస్తుంటే ప్రపంచమంతటినీ రోత పుట్టించేందని [illegible] వెల్లడించారు.

Edited, Printed & Published by Karragadda Rajagopala Rao at the Prajasakti Press, Mogalrajapuram, Bezwada.

END OF ISSUE